జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 6 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04



## ఆత్మీయ భరోసా పథకం రాకుండా చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించాలి...!

### సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల ఆందోళన



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 05( ప్రజాజ్యోతి ):–** తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులున్న కూలీలు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ ముందు ఆందోళన చేశారు. తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం. శేషగిరి శర్మ లకు వినతిపత్రాలు సమర్పించారు. తాము ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ తమను పథకం కింద చేర్చ లేదని, పనులు కూడా కల్పించడం లేదని ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూలీలుమేడి మరియమ్మ, ఏ. విజయమ్మ, రూప, శిరీష, సంతోషము,సరోజన, ఇద్దమ్మ, శౌరమ్మ, వెంకమ్మలున్నారు.

# స్మశానంలో ప్లాట్లు అమ్మబడును

## రండి బాబోయ్ రండి

- ఛీ ఛీ ఛీ సమాధులను కూల్చి ఇండ్లను నిర్మిస్తారా??
- వందల ఏండ్ల నాటి హిందూ సమాధులను కూల్చి వెంచర్ గా మార్చిన వైనం
- స్మశానం లో ప్లాట్ల విక్రయాలకు తెరలేపిన ఓ ప్రబుద్ధుడు
- గంగ పుత్రుల సంఘం ముదిరాజ్ కుల సంఘాల ధర్నా
- సమాధులను కూల్చిన వారి పై చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష పార్టీ ల మద్దతు
- మహా ధర్నా కు పూనుకోకున్న అఖిలపక్షం పార్టీల నాయకులు





*భువనగిరి,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)*

భువనగిరి పట్టణం లోని తాతానగర్ లో ఉన్న గంగ పుత్రుల,మరియు ముదిరాజ్ కులస్తుల,వందల ఏండ్ల నాటి గోరిలను ధ్వంసం చేసిన, వారి పై చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు డిమాండ్ చేసారు. మంగళవారంస్మశానం లో అక్రమంగా,జేసీబీ ల సహాయం తో సమాధులను కూలుస్తు న్నారని విషయం తెలుసు కున్న కుల సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివరాలు 3లో..

# కళ్యాణం కమనీయం..

- శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు
- అంగరంగ వైభవంగా రామలింగేశ్వరుడి కళ్యాణ మహోత్సవం
- ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం - పుష్ప దంపతులు

వివరాలు 4లో..



## పదవ తరగతి ఉత్తీర్ణతలో యాదాద్రి జిల్లా

# మొదటి స్థానంలో ఉండాలి

- హాస్టల్ విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్
- సంస్థాన్ నారాయణపురంలో మండల కేంద్రంలో హాస్టల్ నిద్ర
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

వివరాలు 8లో..

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) : పదవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి తలుపు తట్టే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం తెల్లవారుజామున ప్రారంభిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రకటించారు. హాస్టల్ నిద్రలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వసతి గృహంలో బుధవారం రాత్రి బస చేశారు. పదవ తరగతి విద్యార్థులకు లెక్కల



# ఈనెల 24 నుంచి రాచకొండలో దర్గా ఉరుసు ఉత్సవాలు ప్రారంభం

## - ఉరుసు ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


## - రాచకొండ దర్గాకు చదర్ ను అందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి):** సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లోని హజ్రత్ గాలిబ్ షహీద్ దర్గా ఉరుస ఉత్సవాల పోస్టర్లను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 24 నుంచి వారం రోజులపాటు రాచకొండలో ఉరుసు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎండి అక్బర్ అలీ, దర్గా ముతవలి మహమ్మద్ ఇమ్రాన్ లు కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాదులో కలిశారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా దర్గా వద్ద భక్తులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. హిందూ ముస్లింలు ఎన్నో ఏళ్లుగా ఉరుస ఉత్సవాలలో పాల్గొంటారని హిందూ ముస్లింల ఐక్యతకు ఈ పండగ నిదర్శనమని అక్బర్ అలీ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే శ్రీను నాయక్, జిల్లా, మండల నాయకులు కే బిక్షపతి నాయక్, ముద్దంగుల నరసింహ, ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, ఎండి రహీం షరీఫ్, నైమా షరీఫ్, సాదిక్ కొరైశీ, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ




**నకిరేకల్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 2025 సే నో టు డ్రగ్స్ అనే పేరుతో ముద్రించిన క్యాలెండర్ ను బుధవారం పట్టణంలోని ఎన్.ఆర్ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం డివైఎఫ్ఐ కృషి చేస్తున్నారు. యువతని చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందరికి విద్య ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అవి సాధించేవరకు డివైఎఫ్ఐ పోరాటాలు ఆందోళన నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు గద్దపాటి సుధాకర్, వడ్డగాని మహేష్, నాయకులు మద్దికుంట్ల జానకి రాములు, గుడుగుట్ల రామక్రిష్ణ, వెంకటేష్,కనెబోయిన వీరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నదైద




**నకిరేకల్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** కేతేపల్లి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ మనవరాలు మొదటి పుట్టినరోజు వేడుకలో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని చిన్నారి ఆశీర్వదించారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్



**నకిరేకల్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** కేంద్ర బడ్జెట్లో విద్య రంగానికి బిజెపి ప్రభుత్వం మొండిచేయి చూపించారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని నకిరేకల్ జూనియర్ కళాశాల విద్యార్థులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి మోదీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పోరేట్, ప్రైవేటు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్లో చర్యలు తీసుకుందన్నారు.. జిడిపి లో 0.5శాతం విద్యా రంగానికి ప్రతిపాదించిన బడ్జెట్ కంటే బడ్జెట్లో 2శాతం తక్కువ కేటాయింపులతో, ప్రభుత్వం ఇచ్చిన 100 శాతం మంచి నాణ్యమైన పాఠశాల విద్య, సమ్మిళిత వృద్ధి అనే దాని వాగ్దానం విఫలమైందన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించిన దానిలో ఉందన్నారు. గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2శాతం పెరిగింది. 1,2467.39 కోట్ల నుండి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయన్నారు. ఈ నిధులు ఏ మాత్రం విద్యా అభివృద్ధి కోసం సరిపోవవన్నారు. జూన్ 2024 లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం, భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందగించి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృధాగా ఉన్నారని వెల్లడించింది, ఈ లెక్కన ప్రస్తుతం కేటాయించిన కేటాయింపులు ఒక పిల్లవాడికి 5 పైసల మాత్రమే పెరిగాయి. సాక్ష్యం అంగన్వాడీ పథకానికి కూడా ఇదే విధమైన తగ్గింపులు బడ్జెట్లో ఉన్నాయి. భవిష్యత్తు పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి ముక్కు రవీందర్ ప్రవీణ్ బన్నీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ఐగా ప్రమోషన్ పొందిన అబ్దుల్ ఖయ్యూం




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణం లోనీ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖయ్యూం ఏ ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తోటి సిబ్బంది కలిసి బుధవారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కోదాడ ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యూం ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, షేక్ అజహర్ బాబా, షేక్ పాసి, మొహమ్మద్ ఇమ్రాన్, అతర్ బాబా, మహమ్మద్ సక్సేనా, చిత్తలూరి అన్వేష్, మీగడ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



**నకిరేకల్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చి, సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు తగిన బడ్జెట్ కేటాయించకుండా దేశ సంపదను లూటీ చేస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ సంస్థల కంటే ప్రైవేటు సంస్థల మీదనే ప్రేమ ఎక్కువ కనబరుస్తుందని దుయ్యబట్టారు. కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ, 26,000 నిర్ణయించాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ప్రతి కార్మికునికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, పార్లమెంటులో కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా కూడా రాష్ట్రం పేరు పలకలేని పరిస్థితుల్లో ఉన్నామని పేర్కొన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ లో విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయాలని కుట్ర చేస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ సంస్థల పూర్తిగా ప్రైవేటుకరణ వైపు అడుగులు వేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ , కేతేపల్లి , కట్టంగూర్, చిట్యాల, శాలిగౌరారం మండలాల కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, లూర్దు మారయ్య, పెంజర్ల సైదులు, అవిశెట్టి శంకరయ్య, చలకాని మల్లయ్య, మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు వంటపాక వెంకటేశ్వర్లు, చెన్నబోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, కోట లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ లో సత్తా చాటిన సల్మా



**నాగారం ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ కరీంనగర్ లో నిర్వహించిన మూడవ పోలీస్ స్పోర్ట్స్ మీట్లో నాగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సల్మా బేగం వాలీబాల్ క్రీడల్లో ఫిఫ్త్ జోన్ తరఫున పాల్గొని రెండవ బహుమతి గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ను పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# డాక్టరేట్ పొందిన రామారావుకు సన్మానం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** కోదాడ మండలం పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన మామిడి రామారావుకు విద్యా విభాగంలో వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ వారు గత నెల 31 తేదీన ఢిల్లీ లో ఆ సంస్థ ఏర్పాటు చేసిన డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ను అందించారు సందర్భంగా కోదాడ ఐజేయు ఎలెక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఆయనకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోదాడ ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలిగంటి మురళి పల్లపు శ్రీనివాస్ నకిరికంటి కరుణాకర్ పాల్గొన్నారు.

## ఏకాగ్రత తోనే విద్యార్థుల విజయం - వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణుగోపాల్ రెడ్డి



**చింతలపాలెం ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** : ఏకాగ్రత, నిరంతర కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించవచ్చు అని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత టీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్ పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రత తో ఉన్నత లక్ష్యాలు సాధించుకోవచ్చుని, నిర్దిష్టమైన ప్రణాళికతో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ముందుకు సాగాలని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. అదే విధంగా మెరిట్ విద్యార్థులకు మెడల్స్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల ఎస్సై ఎన్ అంతి రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస రావు, శ్రీ గాయత్రి కాలేజీ జోనల్ ఇంచార్జ్ రామినేని ప్రసాద్, పవన్, వేణు, వెంకటేశ్వరరావు, షేక్ మైబెల్లి, జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మోర్తాల నాగిరెడ్డి, గంజి హనుమంతరావు, శ్రీకాంత్, పల్లా శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన అభ్యర్థి ఎమ్మెల్సీ అలుగబెల్లి నర్సిరెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస చారి, పెరుమాళ్ళ వెంకటేశం లు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ నుండి ర్యాలీగా నల్లగొండ కలెక్టరేట్ వరకు చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల్లో అభ్యర్థి గా నామినేషన్ వేస్తారని తెలిపారు. విద్యారంగంపై అపార అనుభవం కలిగి వివిధ మేనేజ్మెంట్ ల ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యా రంగ అభివృద్ధి కోసం శ్రమిస్తూ, తన ఎమ్మెల్సీ నిధులను విద్యారంగానికి మాత్రమే ఖర్చు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరొకసారి గెలిపించాలని వారు కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ఉపాధ్యాయ అధ్యాపకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

**నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి..**

**ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయి నియోజకవర్గానికి జరిగే ఎన్నికల్లో శుక్రవారం నామినేషన్ వేస్తున్నట్లు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 7న ఉదయం 11 గంటలకు నల్గొండ టౌన్ లోని క్లాక్ టవర్ సెంటర్ నుండి బయలుదేరి 12 గంటలు నుండి 1 గంట మధ్య నామినేషన్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ప్రచార కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్, గురుకుల ఉపాధ్యాయ సంఘాలు, మోడల్ స్కూల్ టీచర్ సంఘం, టిజి జేఎల్ఏ, టిపిఎ ఎల్ఎ, డిగ్రీ లెక్చరర్ల సంఘం, కేజీబీవీ ఉపాధ్యాయ సంఘం, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. వారంతా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా భద్రావతి స్వామి కళ్యాణ మహోత్సవం



**నాంపల్లి,ఫిబ్రవరి,05(ప్రజా జ్యోతి):** రథ సప్తమి సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలోనీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో బుధవారం భావన ఋషి భద్రవతి స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా జరిగింది. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కట్న కానుకలు సమర్పించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు పొందారు . భక్తులకు అన్నప్రసాద దాత కోట రఘునందన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవాలయ కమిటీ ఛైర్మెన్ కోట రఘునందన్ అన్న ప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోలి కృష్ణ ,గుర్రం శ్రీరాములు, వెంకటేశ్వర్లు,గణేష్ సంగెం పరంధాములు, గణేష్ , లక్ష్మణ్, మల్లేష్, కర్నాటి పాపయ్య,విజయ్,మధు, పిల్లలమర్రి రంగయ్య,చిలివేరు శ్రీను, పున్న కోటయ్య, తది తరులు పాల్గొన్నారు.

# స్మశానం లో ప్లాట్లు అమ్మబడును

**రండి బాబోయ్ రండి**
**ఛీ ఛీ ఛీ సమాధులను**
**కూల్చి ఇండ్లను నిర్మిస్తారా??**
**వందల ఏండ్ల నాటి హిందూ సమాధులను కూల్చి**
**వెంచర్ గా మార్చిన వైనం**
**స్మశానం లో ప్లాట్ల విక్రయాలకు తెరలేపిన ఓ**
**ప్రబుద్ధుడు**
**గంగ పుత్రులసంఘం ముదిరాజ్**
**కుల సంఘాల ధర్నా**
**సమాధులను కూల్చిన**
**వారి పై చర్యలు తీసుకోవాలని**
**అఖిల పక్ష పార్టీ ల మద్దతు**
**మహా ధర్నా కు పూనుకోకున్న**
**అఖిలపక్షం పార్టీల నాయకులు**



**భువనగిరి,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని తాతానగర్ లో ఉన్న గంగ పుత్రుల,మరియు ముదిరాజ్ కులస్తుల,వందల ఏండ్ల నాటి గోరిలను ధ్వంసం చేసిన, వారిపై చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు డిమాండ్ చేసారు. మంగళవారంస్మశానం లో అక్రమంగా,జేసీబీ ల సహాయం తో సమాధులను కూలుస్తు న్నారని విషయం తెలుసు కున్న కుల సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ వందల



ఏండ్ల నాటి నుండి భువనగిరి పట్టణం లోని,తాత నగర్ లో ఉన్న సర్వే నెంబర్ 1064,లో ముదిరాజ్ మరియు గంగపుత్రులు ఇతరులు ఎవరైనా చనిపోతే ఇక్కడే సమాధి చేసి పక్క గోరిలను నిర్మిస్తామని మరియు దహన సంస్కారాలు కూడ చేయడం జరుగు తుందని అన్నారు.

గతం లో మందడి లక్ష్మ రెడ్డి అనే వ్యక్తి అతడి అనుచ రులతో వచ్చి సమాధులను ధ్వంసం చేయడం జరిగిందని ఆ వెంటనే యాదాద్రి జిల్లా కలెక్టర్ కి డీసీపీ కి రెవిన్యూ అధి కారులకు మున్సిపల్ శాఖ వారికి కంప్లైంట్ చేసిన ఎవ్వరు కూడ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు సమాధులు కూల్చిన వారిపై చర్యలు తీసుకొని యధావిధిగా దహన సంస్కారాలు చేసుకునే విధంగా వీలు కల్పించాలని డిమాండ్ చేసారు లేని యెడల అఖిల పక్ష పార్టీ ల మద్దతు కూడ గట్టుకొని న్యాయం జరిగే వరకు మహా ధర్నా నిర్వహించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలగ చేసుకొని స్మశాన వాటికను కాపాడాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో గంగపుత్ర సంఘం అధ్యక్షులు,ఎంకర్ల వెంకటేశం ఎంకర్ల లక్ష్మయ్య కార్యదర్శి పూస చంద్రయ్య,పి,శ్రీనివాస్ఎంకర్ల బాలరాజు బోనబోయిన సత్తి, బాలరాజు,పరమేష్ శీలం బాబు లక్ష్మణ్ భువనగిరి మాజీ సెక్రెటరీ పూస అంజన్, సొసైటీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నర్ల నర్సింగ్ రావు,అఖిల పార్టీ ల నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెంట నర్సింహా మాజీ మున్సిపల్ చైర్మన్ ఏవి కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు,సిపిఐ పార్టీ నాయకులు ఏషాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# సువాలి ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి

**- బట్టుపల్లి అనురాధ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**



**భువనగిరి ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని సువాలీ ఎస్టేట్లో జ్యుక్షియో డేటా కన్సోలేషన్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 900 మంది ఉద్యోగస్తులను అకారణంగా సంస్థ యజమాన్యం తొలగించడం దారుణమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. బుధవారంఉద్యోగస్తుల సమస్యలను స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు, మాట్లాడుతూ సంస్థ యజమాన్యం ఉద్యోగస్తులను మహిళలు అని చూడకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ,ఎలాంటి నోటీసులు లేకుండా,వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నామని బలవంతంగా సంతకాలు చేయించి వారి మెయిల్ పాస్వర్డ్ లను తీసుకొని స్వచ్ఛందంగా,ఉద్యోగాలను విరమిస్తున్నట్లు రాతపూర్వక ఒప్పంద పత్రాలను తయారు చేసి ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తు న్నారని వారు అన్నారు. వెంటనే యజమాన్యంపై చట్టరీత్యా ఉద్యోగస్తులకు రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తూ తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు షేక్ రియాజ్ సాజిద్,సోహెల్,ఫయాజ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణం

**చౌటుప్పల్ ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి )** మండలంలోని జైకేసారం లో గల శ్రీ ఉమామ హేశ్వర శ్రీ మార్కండేయ దేవాలయం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం శ్రీ ఉమామ హేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ వేద పండితులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భక్తులు పాల్గొని అన్నప్రసాదని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తీరాందాస్ ధనుంజయ బ్రమరాంబ,నోముల సత్యం సంతోష, తాటి అమర్ సుష్మ,గంజి మల్లికార్జున్, కడవేరి చంద్రశేఖర్,తాటి చంద్రమౌళి,తాటి చంద్రశేఖర్,తాటి కృష్ణయ్య, భోగ స్వామి, కిష్టయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం కమనీయం..

- శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు
- అంగరంగ వైభవంగా రామలింగేశ్వరుడి కళ్యాణ మహోత్సవం
- ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం - పుష్ప దంపతులు









**నార్కట్ పల్లి ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి ):** నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుక బుధవారం తెల్లవారుజామున అర్చక బృందం వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు.. స్వామివారి కళ్యాణం వేడుకను జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు తిలకించారు. గుట్టపై జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# బాయ్స్ హై స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక

### - జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలో కోదాడ విద్యార్థినికి తృతీయ స్థానం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా స్థాయి కేంద్రం లో మంగళవారం నాడు నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలలో కోదాడ బాయ్స్ హై స్కూల్ విద్యార్థిని టి. రేఖ శ్రీ పదవ తరగతి మూడవ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఇ. శ్రీనివాసరెడ్డి బుధవారం నాడు పత్రికా ప్రకటన ద్వారాతెలిపారు. జనవరి నెల 31న కోదాడ మండల స్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలో తమ పాఠశాల విద్యార్థుల కే .నరేందర్ ప్రథమ స్థానం, టి. రేఖ శ్రీ తృతీయ స్థానం పొందినట్లు తెలియజేశారు. ఫిబ్రవరి నెలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థులు టాలెంట్ టెస్ట్ పోటీలలో పాల్గొని తమ తెలివితేటలను ,పోటీ పరీక్షలలో సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవటానికి అవకాశం ఉంటుందని తెలిపారు . బుధవారం నాడు పాఠశాలలో విద్యార్థులకు మెమొంటోలు,పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందించి, రాష్ట్రస్థాయి పోటీలలో మెరుగైన ఫలితాలు పొందాలని, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు డి. లింగయ్య, కె .కళ్యాణి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బోరు బావులకు అనుమతులు తప్పనిసరి

### - డిప్యూటీ డైరెక్టర్ రేవతి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ ఆథారిటీ 2023 మార్గదర్శకాలను అనుసరిస్తూ నల్లగొండ జిల్లాలో నూతన బోరుబావుల కోసం భూగర్భ జల శాఖ యందు అనుమతులు విధిగా తీసుకోవాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రేవతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లాలోని నివాస గృహాలు, వ్యవసాయం కోసం నిర్మించిన బోరు బావుల మినహా మిగిలినవన్నీ అనగా పారిశ్రామిక, మైనింగ్, బల్క్ వాటర్ సప్లయ్, ప్యాకేజుడ్ డ్రింకింగ్ వాటర్ ఇన్ఫాస్ఫర్స్ గతంలో నిర్మించిన బోరు బోవులు, నూతనముగా నిర్మించదలచిన బోరు బావుల కోసం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. నివాస గృహాలు, వ్యవసాయ క్షేత్రములలో బోరు బావులు నిర్మించదలచినవారు టీజీ వాల్టా ప్రకారము మండల తహశీల్దార్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బోరు బండి (రిగ్స్ ) కూడా జిల్లా భూగర్భ జల అధికారి, భూగర్భ జల శాఖ నల్లగొండ యందు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు భూగర్భ జల శాఖ, పాత జిల్లా ప్రజా పరిషత్ కార్యలయము నల్లగొండ యందు లేదా 81850 18506,79819 62055, 99596 97870 సంప్రదించాలని పేర్కొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**చింతలపాలెం ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని చింతలపాలెం బిజెపి మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 –26 బడ్జెట్ లో మధ్యతరగతి, ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా 7 లక్షల నుండి 12 లక్షల వరకు పన్ను రాయితీని ప్రకటించడం నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ఇచ్చిన గొప్ప బహుమతి అని, రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచి 3% వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని, ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన ద్వారా 1. 7 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగరాజు యాదవ్, బాల వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, కొమ్ము రమేష్, కొంకాయల మస్తాన్ రెడ్డి, బండారు నాగరాజు, కొత్తూరు వెంకటేశ్వర్లు, కొణతం సత్యనారాయణరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అద్దెకు ఆర్టీసీ బస్సులు

### ఎక్కడికైనా ఎన్ని గంటలైన తీసుకోవచ్చు

### నల్గొండ ఆర్ఎం జానీ రెడ్డి



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నల్గొండ రీజియన్ నందు అన్ని డిపోలలో వివాహాది శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు అందజేస్తామని ఉమ్మడి నల్గొండ జిల్లా రీజనల్ మేనేజర్ కె. జానీ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీజియన్ లో పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను అద్దెకు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి కిలోమీటర్ పై గతంలో కంటే రూ. 7 తగ్గింపు ఉందని, 6 గంటల వెయిటింగ్ చార్జ్ మినహాయింపు ఉంటుందన్నారు. ప్రైవేట్ వాహనాల కన్నా తక్కువ ధరలకు బస్సులు వస్తాయని, డ్రైవర్ బత్తా కట్టనవసరం లేదని, అనుభవజ్ఞులైన డ్రైవర్లచే, సౌకర్యవంతమైన అధునాతన టెక్నాలజీ ఉన్న కొత్త బస్సులు చెప్పిన చోట నుండి ఎక్కడికైనా ఎన్ని గంటలకైనా అద్దెకు తీసుకోవచ్చని చెప్పారు. బస్సు బుకింగ్ చేసుకోవడానికి సమీప డిపోలను సంప్రదించాలని తెలిపారు. వివరాలకు నల్గొండ: 9959844918, సూర్యాపేట: 7989225791,మిర్యాలగూడ: 7382833790,కోదాడ: 7780433533, దేవరకొండ: 7382833031, యాదగిరిగుట్ట: 9885103165, నార్కెట్ పల్లి 9848584198 సంప్రదించాలని పేర్కొన్నారు.

# వాహనదారులు సరైన పత్రాలు కలిగివుండాలి

### - కోదాడ ట్రాఫిక్ పట్టణ ఎస్సై మల్లేష్



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** వాహనదారులు తప్పనిసరిగా ధ్రువ ప్రతాలను, డ్రైవింగ్ లైసెన్స్, కలిగి ఉండాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సూచించారు. ధ్రువ పత్రాలు లేని వాహనాల గురించి బిఎస్ఎన్ఎల్ టాక్సీ స్టాండ్ వద్ద బుధవారం అవగాహన కార్యక్రమం. నిర్వహించారు వాహనాలు నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ధ్రువపత్రాలను దగ్గర ఉంచుకోవాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తెచ్చుకోవాన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు, ఏఎస్ఐ ఖయ్యూం, హోంగార్డులు తిరుపతి, శ్రీనివాస్ పోలీసు సిబ్బంది, బిఎస్ఎన్ఎల్ టాక్సీ స్టాండ్ డ్రైవర్లు. తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ రీజియన్ లో ఖాళీ షాపులకు టెండర్లు

### - ఆర్ఎం జానీ రెడ్డి

**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఆర్టీసీలో పలు పనుల నిమిత్తం వెలువడిన టెండర్లలో వ్యాపార రంగంపై ఆసక్తి ఉన్నవారు, యువత పాల్గొని ఆర్థిక పరిపుష్టి పొందాలని నల్లగొండ రీజినల్ మేనేజర్ జానీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ రీజియన్ లో పలు బస్ స్టేషన్ లలో ఉన్న ఖాళీ స్థలాలు, పక్కా మడిగలు, క్యాంటీన్, వాహన పార్కింగ్, లాజిస్టిక్ సర్వీస్, సెల్ ఫోన్ టవర్స్ కొరకు కాంట్రాక్టర్ల నియామకానికి, అదేవిధంగా దామరచర్ల బస్టాండులో ఖాళీ ప్రదేశానికి ఎన్ఓసి తెచ్చుకుని పెట్రోల్ బంకు నడుపుట కొరకు సర్వీస్ ప్రొవైడర్ నియామకానికి, ప్రధాన రోడ్డుకి ఆనుకుని ఉన్న స్థలాలలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న షాపుల కొరకు అంచనాలు పొందడానికి టెండర్ ప్రకటన ఇటీవల విడుదలైందని తెలిపారు. ఆసక్తి గల బిడర్లు ఆన్లైన్ ద్వారా టెండర్ ఫామ్ ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలు టెండర్ ప్రకటన కొరకు https://tgsrtc.telangana.gov.in ను సందర్శించాలన్నారు. ఆన్లైన్ ద్వారా టెండర్ లో పాల్గొనుటకు https://tender.telangana.gov.in ను సందర్శించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 7382834223 సంప్రదించాలన్నారు.

## మరణించిన జీవించండి- అవయవ దానంతో పునర్జన్మ

### స్పందన అవయవదాన సంస్థ మరియు వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల ఆధ్వర్యంలో శరీర అవయవదానం



**మునగల జనవరి 5 (ప్రజా జ్యోతి): –** మునగాల లోని శరీర అవయవ దాన కార్యక్రమం స్పందన సంస్థ వారి ఆధ్వర్యంలో వ్యక్తి మరణతరం దేహదహనం చేసి బూడిద కారడం కన్నా అవయవదానం చేయడం వల్ల చనిపోయినప్పటికీ ఇతరుల జీవితాలలో వెలుగు నింపడం మహా సంకల్పమని సూర్యాపేట స్పందన శరీర అవయవదాన సంస్థ అధ్యక్షుడు గుండా రమేష్ అన్నారు స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త అర్వపల్లి రాజారావు అవయవ శరీర దాన హామీ పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో స్పందన అవయవదాన ప్రధాన కార్యదర్శి మిట్టకోలు కోటయ్య,సూర్యాపేట సామాజిక వేత్త రమేష్ వాసవి క్లబ్ అంతర్జాతీయ వైస్ ప్రెసిడెంట్ వంగవేటి గురుమూర్తి, ఆర్యవైశ్య ప్రముఖులు పీవీడి ప్రసాద్, వాసవి క్లబ్ జోనల్ చైర్మెన్ కాపర్తి మణికంఠ కుమార్, మండల వాసవి క్లబ్ కార్యదర్శి బ్రహ్మదేవర అఖిల్, కోశాధికారి కందిబండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం



**మఠంపల్లి ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి మఠంపల్లి మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పదల పుల్లయ్య,మాజీ మండల అధ్యక్షుడు దుండగుల ఎల్లయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశ పెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. తదనంతరం ఉప్పదల పుల్లయ్య మాట్లాడుతూ సకల జనుల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కి కృతజ్ఞతగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలు చాలా హాస్యస్పదంగా ఉన్నాయి అని అన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలకు పద్దుల లెక్క తెలియకనో నేటికి 14 నెలలు అయినా ఎటువంటి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేని వారు కేంద్ర బడ్జెట్ గురించి మాట్లాడటం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రసూల్,బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి ఆదినారాయణ,దళిత మోర్చా మండల అధ్యక్షులు ఆరాల సైదులు,తిప్పరం శ్రీనివాస్ రెడ్డి,గుండె పోయిన నాగరాజ్,గుండె పొంగు కొండలు,ఆరాల అంజి,కేతేపల్లి జోష్,సుధాకర్,పుష్పలత,చెడప జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్తోనే బీసీలకు సామాజిక న్యాయం

### ప్రతిపక్షాలపై ఫైర్ అయిన కోదాడ కాంగ్రెస్ నేతలు

### మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు పాలాభిషేకం




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ తోనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుంది అని జిల్లా గ్రంథాలయ చైర్మన్, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని బీసీ కులగణన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ్ నేతృత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని ..కోదాడ కాంగ్రెస్ సీనియర్ నేతలు హర్షం వ్యక్తం అనంతరం ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది,తెచ్చింది సోనియా గాంధీ అని అన్నారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో బీసీ కులగణన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఓర్వలేక తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఒక్కరోజు సర్వే చేసి చేతులు దులుపుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల కాలంలో కుల గణన అధికారులతో అంగన్వాడి టీచర్లతో పూర్తిస్థాయిలో నివేదికను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, రాజు, సుందరి వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్, బాబా, సైదుబాబు, శ్రీను, సూర్యనారాయణ, బాగ్దాద్, బ్రహ్మయ్య, షరీఫ్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చీదెళ్ళ శ్రీలక్ష్మి తిరుపతమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ లోని పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల దేవాలయం తర్వాత తెలంగాణలో వంద సంవత్సరాల క్రితమే పెన్పహాడ్ మండలం చీదెళ్ల గ్రామంలో కొలువైఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగే ఈ జాతర ఈనెల 12వ తారీకు నుండి 17వ తారీకు వరకు జరుగనుంది, ఈ సంవత్సరం జరుగుతున్న జాతర పోస్టర్ ఆవిష్కరణను దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ అధ్యక్షతన జాతర పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపుతో మొదలై 17వ తారీఖు స్వాముల కళ్యాణ మహోత్సవం చంద్రపట్నం నిర్వహించబడి అనంతరం జాతర ఉత్సవాలు ముగుస్తాయనివారు తెలిపారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మహిళ ఇన్విటేషన్ కబడ్డీ మ్యాట్ పై నిర్వహించబడుతున్నాయని, రాత్రి సమయంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, తంగేళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, దేశ గాని శ్రీను,వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి యలమంచయ్య, బిజీగ గోపి, జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ షాంద్, మునగవేటి వెంకటేష్ ,చేరాల బ్రహ్మచారి , కొండమీది గోపి, పందుల నాగరాజు ,దేవరం ప్రభాకర్ రెడ్డి, కొండమీది ఎర్ర గోపయ్య, దేశ గాని శ్రీనివాస్, దేవాలయ పూజారి గోపయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు సురభి వెంకటేశ్వర్లు గుడుపూరి వీరయ్య,మడ్డి అంజి బాబు బాల వెంకన్న కీర్తి శ్రీను గుడిపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా లెక్కతెల్చేందుకు... డ్రోన్ సర్వే

### - పైలట్ ప్రాజెక్టుగా మిర్యాలగూడ మున్సిపాలిటీ


### - సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 05, ( ప్రజాజ్యోతి ): –** మిర్యాలగూడ మున్సిపాలిటీలో అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ కోసం డ్రోన్ సర్వే నిర్వహించేందుకు ముందుగా డిఫరెంషియల్ గ్లోబల్ పోసిషనల్ సిస్టమ్ (సాటిలైట్ అనుబంధం)లో ప్రాధమిక సర్వేను ప్రారంభించామని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సర్వేలో భాగంగా స్థానిక కార్యాలయంలో ఆర్వీ అసోసియేట్స్ ఏజెన్సీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 మున్సిపాలిటీలు సర్వే పైలట్ ప్రాజెక్టు కోసం ఎంపికయ్యాయని తెలిపారు. వాటిలో మిర్యాలగూడ ఒకటన్నారు. 14 బృందాలు సర్వేలో ఉంటాయని తెలిపారు. వారికి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవిన్యూ, మునిసిపల్ శాఖ సిబ్బంది సహకరిస్తారని తెలిపారు. సర్వే అనంతరం ప్రస్తుతం రెవిన్యూ రికార్డుల్లో ఉన్న సర్వే నంబర్లు మారి పోతాయని, టీ సర్వే నంబర్లు వస్తాయన్నారు. అదే విధంగా ఇంటి నంబర్లు కూడ వస్తాయని ఆయన తెలిపారు. పట్టణాన్ని మూడు భాగాలుగా మినిమం సర్క్యూట్, ఓపెన్ సర్క్యూట్, ప్రజెంట్ సర్క్యూట్ గా చేసి బ్లాక్ మ్యాప్ గా చేస్తారని తెలిపారు. ప్రస్తుత పట్టణ విస్తీర్ణం కాకుండా బఫర్ జోన్ కూడ సర్వే లో తెలుస్తారని తెలిపారు. ప్రాధమిక సర్వే ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేసి మార్చి ఒకటి నాటికి గచ్చిబౌలిలో శిక్షణ పొందిన డ్రోన్ సర్వేయర్లకు తుది సర్వే కోసం నివేదిస్తారని ఆయన తెలిపారు. సర్వే అనంతరం మారిన టీ సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ కార్యాలయానికి అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, తహసీల్దార్ కె . హరిబాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, డిఇఇ వెంకన్న, టిపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్వీ అసోసియేట్స్ ప్రతినిధి ప్రవీణ్ ఉన్నారు.

## గురప్ప దేవాలయానికి ఆర్థిక సహాయం

**మునగాల ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి): –** మునగాల మండలం తాడువాయి గ్రామం గురప్ప స్వామి మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య 90 వేల రూపాయలు,గట్టు ఉపేందర్ రావు తాడువాయి సొసైటీ డైరెక్టర్ 20016రూపాయలు విరాళాన్ని స్వామి వారికి అందించారు .. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, రాయల సాయికుమార్, మాలోత్ బాలు, గురప్ప స్వామి కమిటీ సభ్యులు వట్యాల వెంకన్న స్వామి, లొడంగి సంజీవ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మఠంపల్లి ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో ఎంపిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పెదవీడు ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్ అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాలు వారు పాల్గొని ప్రసంగించారు. ఒక్కరోజు పరిపాలనలో విద్యార్థిని విద్యార్థులు నాయకులుగా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులకు వారి పై చదువులకు తొలి మెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరూ ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలిపారు. ఈ సుపరిపాలన దినోత్సవంలో కలెక్టర్ గా ఎన్. నాజీయా, డిఈఓ గా బి. శ్రీ సాయి తేజ, ఎంఈఓ గా సిహెచ్. చరణ్ తేజ, ప్రధానోపాధ్యాయుడు గా ఏ. శ్రవణ్ కుమార్ లు వ్యవహరించారు. స్వపరి పాలన దినోత్సవం లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం. సుధాకర్, ఎం. చంద్రశేఖర్, జి. శైలేజా, బి. నర్మద, జి. సంధ్యవి. హరిణి, స్కవేంజర్ ఏ. భవాని అంగన్వాడీ టీచర్ జి. లింగమ్మ, అంగన్వాడీ ఆయా సిహెచ్. శోభ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాయమైన మ్యాన్ హోల్స్.. కనిపెట్టే పనిలో అధికారులు..!



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05, ( ప్రజాజ్యోతి ) : –** చేతులు కాలాక.... ఆకులు పట్టుకున్నట్టుగా ఉంది మిర్యాలగూడ మున్సిపాలిటీ అధికారుల పనితీరు... గతంలో పనిచేసిన అధికారుల నిర్లక్ష్యం... ప్రస్తుతం ఉన్న అధికారులకు తలనొప్పిగా మారింది... రోడ్డు నిర్మాణంలో కూరుకుపోయిన మ్యాన్ హోల్స్ వెతికే పనులు పడ్డారు అధికారులు. మిర్యాలగూడ పట్టణంలో కోదాడ – జడ్చర్ల హై వే నిర్మాణం సందర్భంగా కనిపించకుండా పోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ వెలికి తీసే పనులను ప్రజారోగ్య శాఖ బుధవారం చేపట్టింది. రోడ్డు నిర్మాణ సమయంలో నీటి సరఫరా పైప్ లైన్లు, బిఎస్ఎన్ఎల్ కేబుల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ పైపులు ధ్వంసమయ్యా యి. కొన్ని కనిపించకుండా పోయాయి. నిర్మాణ సమయంలో ఇటు హైవే అధికారులు కానీ అటు మున్సిపాలిటీ అధికారులు గానీ నిర్లక్ష్యంగా వ్యవహరించి పట్టించుకోకపోవడంతో చిన్న వర్షానికే పట్టణమంతా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. వీటిని తిరిగి కనుగొని నిర్మాణం చేసేందుకు ప్రజారోగ్య శాఖ మెటల్ డిటెక్టర్ తో కనుగొని వెలికి తీసే ప్రయత్నం చేపట్టారు. సుమారు 10 నుండి 20 వరకు మ్యాన్ హోల్స్ ఉంటాయని, రోడ్డు నిర్మాణ సమయంలో మున్సిపల్ అధికారులు పట్టించుకొని కారణంగా పూడి పోయాయనిసూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కింద తాళ్లగడ్డ వద్ద నిర్మించిన మురుగు నీటి శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) పరిశీలించి మాట్లాడుతూ త్వరలో ప్రారంభిస్తామన్నారు. రెండో 6 ఎంఎల్డి ఎస్టీపినీ త్వరలో నిర్మిస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ను మరో 90 కిలో మీటర్ల మేర నిర్మించనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి నీటి సరఫరా కోసం 90 కోట్లతో మరో 10 ఎం ఎల్ డి సామర్థ్యంతో ట్యాంకు నిర్మాణం పనులుజరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మనోరమ, వెంకన్న ఎఇఇ సాయితేజ, సైట్ ఇంజనీర్ దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.



# అనర్హులకు ప్రమోషన్ పై ఐఎన్టీయూసీ ధర్నా... విచారణ చేపడతామన్న డి ఇ



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05, ( ప్రజాజ్యోతి ):** అడ్డదారులు అనర్హుడికి ప్రమోషన్ కల్పిస్తున్నారంటూ ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ టి జి ఈ ఈ 327 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని స్థానిక విద్యుత్ డి ఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ కార్యదర్శి రాజేశ్వరరావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న లైన్ మెన్ గుంటూరు శ్రీనివాసరావు సస్పెండ్ అయినప్పటికీ రిపోర్ట్ తనకనుకూలంగా రాయాలని ఏఈని అసభ్య పదజాలంతో దూషించాడని, ఇదే విషయం పై అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోగా అడ్డదారులు అతనికి ప్రమోషన్ ఇచ్చేందుకు లైన్ క్లియర్ చేస్తున్నారని ఆరోపించారు. అతనిపై విచారణ కమిటీ నిర్ధారించినప్పటికీ చర్యలు తీసుకోలేదని నిరసిస్తూ ఆందోళన చేపట్టినట్టు తెలిపారు. ఆందోళన స్పందించిన డి ఈ విచారణ రిపోర్టు ఆధారంగా అతనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఎస్.కె అబ్దుల్ పాషా, సత్తార్, గోపాల్ రెడ్డి, శ్రీరాములు రమణారెడ్డి, రవి నాయక్, కొండలు, కుమార్, సైదులు, శ్రీధర్ రెడ్డి, రవీందర్, వెంకటేశ్వర్లు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## సహ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక భరోసా

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 05: (ప్రజా జ్యోతి)** హుజూర్ నగర్ పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆకస్మికంగా గుండె పోటుతో మరణించిన మెల్లచెరువు రవి కుటుంబానికి బుధవారం పురపాలక సంఘం రెగ్యులర్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వారి కుమార్తెలకు 60,000 రూపాయలు ఫిక్సిడ్ డిపాజిట్ చేసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రవి ఆకస్మిక మరణం విచారకరమని వారి కుటుంబానికి పురపాల సంఘం ఎప్పుడు అండదండలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం రెగ్యులర్



మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## లక్షడప్పుకులు వెయ్యిగొంతుల కార్యక్రమం సందర్భంగా డప్పుకుల పంపిణీ

**తోట చలమయ్య జ్ఞాపకార్థం తోట రాజేష్ కుమార్ 8డప్పుకులు,**

**గడ్డం నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారుడు గడ్డం కపిల్ భరద్వాజ్ 6 డప్పుకులు,**

**గుడిపాటి ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గుడిపాటి వెంకటేశ్వర్లు 6 డప్పులు**





మునగాల ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి): –మునగాల మండలపరిధిలోని బరాకతి గ్రామంలో, లక్షడప్పులు వెయ్యి గొంతుల మహాప్రదర్శన హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి తమవంతు సాయంగా తోట చలమయ్య జ్ఞాపకార్థం వారికుమారులు కోదాడ శ్రీ వెంకటేశ్వర సూపర్ మార్కెట్ నిర్వహకులు తోట రాజేష్ కుమార్ 8 డప్పులను ప్రోత్సాహకంగా అందించడం జరిగింది..
మరోక దాత: అయినటువంటి గడ్డం నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు గడ్డం కపిల్ భరద్వాజ్ 6 డప్పులు..
మరోక దాత: గుడిపాటి ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గుడిపాటి వెంకటేశ్వర్లు 6 డప్పులను అందించటం జరిగింది ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మునగాల మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, పాల్గొని డప్పులు ఇవ్వడానికి ముందుకొచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైవేపై ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి

**- ఎస్సైకి వినతి పత్రం అందజేత**

**- సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్, టీడీపీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య**



**గరిడేపల్లి, ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)** కోదాడ మిర్యాలగూడ హైవే నంబర్ 167 పై అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని మండల సీపీఎం కార్యద ర్శి, షేక్ యాకుబ్, టీడీపీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సై చలికంటి నరేష్ కి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ హైవేపై అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డుపై పలు ప్ర మాదాలు జరిగాయని, యేడాది కాలంలో ఈ ప్రాంతంలో 11 రోడ్డు ప్రమాదాలు సంభవించగా 9 మంది ప్రాణాలు కోల్పోయారని, కొందరు గాయాలతో బయటపడ్డారని తెలిపారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి తక్షణమే అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపతి వీరయ్య, దేవరం సైదిరెడ్డి, యరగొర్ల మదార్, కడప పెంటయ్య, సంద్ర వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలకు పాల్పడిన ఇరువురి పై కేసు నమోదు.

**-మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్**

**మునగాల ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి): –** మునగాల మండలం కలకోవా గ్రామంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో చిర్ర ప్రదీప్ ( ఎస్సీ మాదిగ) మునగాళ్ల శేఖర్ ( ఎస్సీ మాదిగ) దొడ్డారపు వెంకటేష్, పనస విజయ్ కుమార్ లు అదే గ్రామంలో మండవ సీతయ్య పొలం వద్ద కల్లు తాగి గ్రామంలోకి వస్తుండగా మండవ వెంకటాద్రి ఇంటి ముందకు వచ్చేసరికి కలకోవ గ్రామానికి చెందిన కాసాని బలరాం, కాసాని ముత్తయ్య, కాసాని వెంకన్న అను ముగ్గురు కులం పేరుతో దూషించి కాపు కాసి కర్రతో రాడ్లతో ప్రదీప్, శేఖర్, వెంకటేష్, విజయ్ కుమార్ లను నలుగురిని దారుణంగా కొట్టినారని, వారి తలలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే అట్టి నలుగురు వ్యక్తులను అంబులెన్స్ లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి చికిత్స గురించి పంపించడం జరిగింది. చిర్రా సతీష్ యొక్క ఫిర్యాదు పై ముగ్గురి పైన కేసు చేయడమైనది. అదేవిధంగా కాసాని రేణుక భర్త బలరాం గ్రామం కలకోవా నిన్న రాత్రి 9 గంటల సమయంలో తన పొలం దగ్గర ఉన్నటువంటి కోళ్ల ఫారం దగ్గర పనిచేస్తున్న సమయంలో కలకోవా గ్రామంనకు చెందిన చీర్ర ప్రదీప్ మునగలేటి శేఖర్ దొడ్డారపు వెంకటేష్ పనస విజయ్అక్కడ కళ్ళు తాగుతూ కూర్చొని పెద్ద మంట పెట్టుకొని ఉండగా బలరాం వారి దగ్గరికి వెళ్లి మంట పెట్టడం వల్ల కోళ్లు అరుస్తున్నాయి ఇక్కడి నుంచి వెళ్ళమని చెప్పగా పై నలుగురు ఫిర్యాదుదారు మరియు తన భర్తతో గొడవపడి చంపుతామని భయపెడుతుండగా ఫిర్యాదురాలు తన భర్త అన్నలు అయిన కాసాని ముత్తయ్య కాసాని వెంకన్న లకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పగా పై నలుగురు అక్కడ నుంచి పారిపోవడం జరిగింది వెంటనే ఫిర్యాదురాలు తన భర్త తన బావలు అందరు కలిసి గ్రామ పెద్దమనిషి అయిన మండవ వెంకటాద్రి ఇంటికి వెళ్లి జరిగిన విషయం వివరించి బయటకు వస్తుండగా అప్పటికే ఇంటి బయట కాపుగాసి ఉన్నటువంటి పనస విజయ్ ,దొడ్డరపు వెంకటేష్ ,మునగలేటి శేఖర్ ,చిర్ర ప్రదీప్ అకారణంగా కర్రతో దాడి చేసి గాయపరచగా ఫిర్యాది మరియు వాళ్ళ అన్నలు ఇద్దరి కూడా రక్తస్రావం కావడంతో వారిని వెంటనే సూర్యపేట ఏరియా ఆసుపత్రికి చికిత్స గురించి పంపించడం జరిగింది . కావున ఇరువురిపై కౌంటర్ కేసులు చేయడం జరిగిందనీ మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.

## సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలి. డిఎస్పీ శ్రీనివాసరావు.





**మునగాల ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి): –**మునగాల మండలం ఆదర్శ పాఠశాలలో మునగాల పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ డిఎస్పి ఎస్. శ్రీనివాసరావు పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ,ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి ,మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్ శివ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సైదయ్య గౌడ్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి హౌస్ అరెస్ట్..



**హుజూర్ నగర్ ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి)**మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలనీ హైదరాబాద్ లోని అసెంబ్లీ ముట్టడి కి వెళ్తున్న వేపల సింగారం గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి ని హౌస్ అరెస్ట్ చేసిన హుజూర్ నగర్ పోలీసులు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్పంచ్ లు అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు సంవత్సరన్నర కాలం పూర్తయిన నిధులు విడుదల చేయకపోవడంతో మాజీ సర్పంచ్ లు అప్పులు తీర్చే మార్గం లేక పరువు కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్న,ప్రభుత్వం బిల్లులను విడుదల చేయకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైంది కాదని వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధికారులు



**గరిడేపల్లి ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,అబ్బిరెడ్డిగూడెం సబ్ సెంటర్ ను జిల్లా అధికారుల ందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులను,రిజిస్టర్ లను మరియు మాత శిశు సంరక్షణ రికార్డులు, వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించి పరిశీలించారు. రికార్డులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్,జిల్లా అధికారులు స్టాటికల్ ఆఫీసర్ వీరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, వ్యాక్సిన్ గోల్డ్ చైన్ మేనేజర్ లతీఫ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లూరు ప్రాథమిక పాఠశాలకు వంట పాత్రల బహూకరణ



**రాజాపేట, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం చల్లూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో మధ్యాన్న భోజన వంట పాత్రలు సరిగా లేక వంటకు ఇబ్బందులు కలుగుతున్న విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ . ఝాన్సీ విజ్ఞాపన మేరకు బీజేపీ సీనియర్ నాయకులు పెంట రామకృష్ణ తండ్రి పెంట యాదగిరి జ్ఞాపకార్థం కావలసిన పాత్రలు బుధవారం బహుకరించారు. రామకృష్ణ కు ఉపాధ్యాయులు, వంటచేసేవారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెంట సత్యం, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంగు రాంచేంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాటూరి వెంకటేష్, సీనియర్ నాయకులు పెంట దశరథ, సరిత, సందీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**తిరుమలగిరి ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై కేబినెట్ తీర్మానం బీసీల కుల గణన 42% నిర్ధారించినందుకు గాను కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు శాసనసభ్యులు మందుల సామేల్ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఈనాడు గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు చరిత్రలో ఇది సువర్ణ అవకాశమని చెప్పారు ఆనాడు ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో రకాల ఉద్యమాలు చేసి నా ఆనాటి పాలకులు స్పందించలేదని అని అన్నారు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల డిమాండ్ న్యాయమైనదని అంగీకరించి వారికి రాజ్యాంగ ప్రకారం రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ఆమోదం తెలిపారని అన్నారు అలాగే బీసీ కులగ ణన 42 శాతం నిర్ధారించడం సాహసూపేతమైన నిర్ణయం అని ఆయన అన్నారు బీసీలకు చట్టప్రకారం రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన పేరుతో ఇంటింటా సర్వే నిర్వహించి కులగణన నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఎంతో అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గేలుసుకోవడం ఖాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య , ఫతేపురం సుధాకర్ ఎర్ర నరేష్ పానుగంటి గణేష్ గోపాల్ దాస్ రాజు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేటర్లకు అనుకూలం

**_ ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతంలోని రైతులకు వ్యవసాయ కూలీలకు కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు, ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉన్నది.**

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు.**



**మునగాల ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి): –** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించిందని గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించలేదని ఉపాధి హామీ కి నిధులు పెంచకుండా మీరు ఎలా అభివృద్ధి చేయగలరని, విద్య వైద్యం ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు చెయ్యలేదని, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్ల నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు అందుకు తగినంత విధంగా నిధులు కేటాయించలేదన్నారు. ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగానూ కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందన్నారు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, ఆదాని, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు సభ్యులు షేక్ సైదా, జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, డి వెంకట్ రెడ్డి, బి కృష్ణారెడ్డి, డి స్టాలిన్ రెడ్డి, యస్ పిచ్చయ్య, యన్ సైదులు, లింగయ్య, యం వెంకటాద్రి, వి వెంకన్న,యస్ నరసయ్య, జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్,సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..

**-హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య**



**హుజూర్ నగర్ ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి)** డ్రగ్స్ సైబర్ నరాలపై విద్యార్థులు అప్రృత్తంగా ఉండాలని హుజూర్నగర్ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరి ప్రభుత్వ పాఠశాలలో గంజాయి, డ్రగ్స్ సైబర్ నేరాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగాఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, వ్యక్తిగత వివరాలు బ్యాంకులో ఎటిఎం లావాదేవులపై ఎలాంటి సమాచారాలు ఎవరికి అందించవద్దని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసు గారు, ఏఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ జహీరుద్దీన్, హెూం గార్డ్ గురువయ్య, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య గురులింగం, ఈశ్వర చారి, కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 5వేల ఆర్థిక సాయం

**రాజాపేట, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**రాజపేట మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కోయ లచ్చుమ్మ కుటుంబానికి బుధవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే లక్ష్మణ్ 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కుటు ంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రామ్ గొల్ల శ్రీను, పెద్దోళ్ల ప్ర భాకర్, కోయ కాంకేష్, కర్ణాకర్, కోయ ఉపేందర్, కోయ మధు, కోయ, బాల్ రాజు, ఎర్ర బాబు, కోయ బాబు, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, గౌటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గౌటె లక్ష్మణ్ ను అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.

## ఉత్తం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు..



**నడిగూడెం ,ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:** 30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడానికి ఎస్సీ వర్గీకరణ కమిటీకి నాయకత్వం వహించిన గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి చిత్రపటానికి నడిగూడెం మండలం చాకిరాలలో వారి చిత్రపటానికి మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లోని ఉత్తంకుమార్ రెడ్డి ఓ నీతి నిజాయితీ ,నిబద్ధతగల వ్యక్తి అని, ఎంతో అపారమైన రాజకీయ అనుభవం గల వ్యక్తి ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి చైర్మన్ కావడం మాదిగ మరియు ఉప కులాల అదృష్టమని అన్నారు. మరియు అందుకు సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని , వర్గీకరణ విషయంలో దూరదృష్టి కలిగిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ చైర్మన్గా ఉండడం మూలంగానే ఇది సాధ్యమైందని ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి ఎన్నంటి ఉంటుందని అన్నారు స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి గారి సహకారం మంత్రి గారికి ఉందని అన్నారు కార్యక్రమంలో నూకపొంగు వెంకటేశ్వర్లు ,రెడ్డి సైదులు, సందీప్ ముత్యాలు స్వామి బాబు గడ్డమీద వీరమ్మ వీరమ్మ సాయి సురేష్ చందు తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ..

### నాంపల్లి వైద్యసిబ్బంది సేవలు అభినందనీయం

### పాపులేషన్ రీసెర్చ్ సెంట్రల్ టీం



**నాంపల్లి,ఫిబ్రవరి,05(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం, పి హెచ్ సి ఆధ్వర్యంలోని మేళ్లవాయి పల్లె దావాఖానలను బుధవారం పాపులేషన్ రీసెర్చ్ సెంట్రల్ బృందం సందర్శించి, అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్లోని వార్డులను పరిశీలించి, రోగుల ఆరోగ్య పరిస్థితిని హాస్పిటల్లో డాక్టర్స్ అందిస్తున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది సమయపాలన పాటించి సమయానికి అనుకూలంగా దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని, వైద్య బృందాన్ని కొనియాడారు. అదేవిధంగా ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సౌకర్యం అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో బీపీ, షుగర్, గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు అందించి మందులు పంపిణీ చేస్తారని, ప్రజలు ప్రభుత్వం అందించే వైద్యాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపులేషన్ రీసెర్చ్ సెంట్రల్ టీం అధికారులు కార్తీక్, దేవరాజు, జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, నాంపల్లి మండల వైద్య అధికారులు డాక్టర్ ఇస్రత్ ఉన్నీష, డాక్టర్ భవాని సాగర్, ప్రణయ్, స్టాఫ్ నర్స్ మాధవి, ఇతర వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూర్ బాలిక గురుకుల పాఠశాల ను సందర్శించినా ఎంపీడీఓ

### పి. శంకరయ్య



**అడ్డగూడూర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండలం మంగమ్మ గూడెం లోని బాలిక గురుకుల పాఠశాల మరియు కళాశాల లను అడ్డగూడూర్ ఎంపీడీఓ, పి. శంకరయ్య సందర్శించారు, డైనింగ్ హాల్ మరియు కిచెన్ ను పరిశీలించారు, అదేవిధంగా వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని, తాజాకూరగాయలనే ఉపయోగించాలని తెలిపారు. పాఠశాలలో ని విద్యార్థుల తో అక్కడి పరిస్థితులు , కొత్త గా ప్రవేశ పెట్టిన మెనూ అమలును అడిగి తెలుకున్నారు. విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షలకు సంసిద్ధంగా ఉండాలని పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇట్టి కార్యక్రమం లో ఎంపీడీఓ, పి. శంకరయ్య, ఎంపీవో ప్రేమలత, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మంచి ఫలితాలు రాబట్టాలి...!

### - జాతీయ ఉత్పాదక మండలి డిప్యూటీ డైరెక్టర్లు వినోద్ కుమార్, రాజ్ కుమార్

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 05, ( ప్రజా జ్యోతి ) :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మంచి ఫలితాలు రాబట్టాలని, యంత్రాల సామర్థ్యం పెంచాలని జాతీయ ఉత్పాదక మండలి డిప్యూటీ డైరెక్టర్లు పి. వినోద్ కుమార్, పిఆర్. రాజ్ కుమార్ లు అన్నారు. రైస్ మిల్లులలో బాయిలర్ల పనితీరు, సామర్థ్యం భద్రతపై అవగాహన గురించి కేంద్ర ప్రభుత్వ వాణిజ్యం పరిశ్రమల మంత్రిత్వ శాఖ (జాతీయ ఉత్పాదక మండలి) నేతృత్వంలో బుధవారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లుల డ్రైవర్లకు ప్రాంతీయ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో బాయిలర్ ప్రాముఖ్యత, పరిశ్రమలలో నిర్వహణ ఉత్తమమైన పద్ధతులను అవలంబించాలని వివరించారు. ఇంధనా దహనాన్ని ఆప్టిమైజ్ చేయడం వ్యర్థ వేడిని పునరుద్ధరించడం వల్ల నష్టాలు తగ్గించడంతోపాటు బాయిలర్ శక్తి సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. స్కేలింగ్ను నివారించడానికి సరైన నీటి శుద్ధి సాధారణ బ్లోడౌన్ విధానాలు అవసరమని తెలిపారు. బాయిలర్ సేఫ్టీ డి వైజ్ ల సరైన నిర్వహణ, అత్యవసర విధానాలు ప్రమాదాలను నివారించడానికి సురక్షితమైన పని, వాతావరణాన్ని నిర్ధారించడానికి ఆపరేటర్ శిక్షణ పొంది ఉండడం అవసరమని తెలిపారు. ఆధునిక



సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మానవ లోపాలను తగ్గించడంలో ఆటోమేషన్ అధునాతన పర్యవేక్షణ వ్యవస్థలు డిజిటల్ నియంత్రణ పాత్ర తెలుసుకోవచ్చన్నారు. శిక్షణ తరగతులలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరి బాబి కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయాలి.

### -సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి)** గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అనంతరం హుస్సేన్ మాట్లాడుతు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్మాణంలో ముగ్గురు కాంట్రాక్టర్లు మారిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాలేదని కంపచట్లతో శిథిలమయ్యే పరిస్థితి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల బతుకులు మారతాయని ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని ప్రజలు ఆలోచిస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇవ్వాలి లేకుంటే. సిపిఎం పార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామణి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా



అధ్యక్షురాలు తంగెళ్ల. వెంకట చంద్ర మండల కమిటీ సభ్యుడు బండి గోపి మాదూరి నరసింహ చారి తంగేళ్ల. గోపరాజు సైదమ్మ పారుపల్లి. శ్రీనివాసు చిలక. సైదులు, లక్ష్మమ్మ,మేకపోతుల. వీరస్వామి, తురక. శీను, బుచ్చయ్య,కనకయ్య, తురక. మట్టయ్య, బైరా. చంద్రయ్య, సామ్రాజ్యం సురేష్ , సైదమ్మ, దస్తగిరి సతీష్,లక్ష్మమ్మ, ప్రవీణ్,ఎలక రాజు కొండలు, రమేష్, కనకయ్య,చంద్రయ్య,మట్టయ్య,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణతలో యాదాద్రి జిల్లా మొదటి స్థానంలో ఉండాలి





### - హాస్టల్ విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్
### - సంస్థాన్ నారాయణపురంలో మండల కేంద్రంలో హాస్టల్ నిద్ర
### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి తలుపు తట్టే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం తెల్లవారుజామున ప్రారంభిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రకటించారు. హాస్టల్ నిద్రలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వసతి గృహంలో బుధవారం రాత్రి బస చేశారు. పదవ తరగతి విద్యార్థులకు లెక్కల పాటలు చెప్పారు. విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గతంలో చెప్పిన సమస్యలు అన్నింటిని పరిష్కరించినట్లు వివరించారు. రాష్ట్రంలోనే పదవ తరగతి ఉత్తీర్ణతలో యాదాద్రి భువనగిరి జిల్లాను మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పదవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి ఉదయం 5:30 కు తలుపు తట్టి లేపే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. మండలంలోని కంకణాలగూడెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని గురువారం తెల్లవారుజామున ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక అధికారిని నియమించి చదువులో వెనుకబడిన విద్యార్థులను మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటికే వసతిగృహాలలో నిద్ర కార్యక్రమాలను చేపట్టి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను అధికారులను మేల్కొల్పినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక అధికారిని నియమించి ఈ తలుపుతట్టే కార్యక్రమాన్ని పదవ తరగతి



పరీక్షలు అయ్యేంతవరకు చేపట్లు ఉన్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం కృష్ణయ్య, ఎంపీఈఓ నరసింహారావు, ఎంఈఓ శ్రీనివాస్, వార్డెన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.